

మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకునేలా..

# రైతులను ప్రోత్సహించాలి

◆ నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి

◆ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,మార్చి 11 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాను ఫైలట్ జిల్లా గా ప్రకటిస్తేనే రైతులను చైతన్యం చేసి సోలార్ విద్యుత్ ను ఏర్పాటు చేసుకునేలా మా వంతు సహకరిస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ మంత్రుల నివాస సముదాయంలోని తన నివాసంలో నిర్వహించిన విద్యుత్ శాఖ, పంచాయితీరాజ్ శాఖ, నీటి పారుదల శాఖ, గ్రామీణనీటి సరఫరా విభాగాల సమీక్ష సమావేశంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వనపర్తి జిల్లాను ఫైలట్ జిల్లా ప్రకటిస్తేనే రైతులను చైతన్యం చేసి సోలార్ విద్యుత్ ను ఏర్పాటు చేసుకునేలా మా వంతు సహకరిస్తాం అని ఆయన అన్నారు. 9ఏళ్లలో రూ.308 కోట్లతో విద్యుత్ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసామని తెలిపారు. సోలార్ విద్యుత్ ను ప్రోత్సహిస్తే రైతులు సోలార్ విద్యుత్‌ను ఏర్పాటు చేసుకునేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ విషయంలో విద్యుత్ శాఖ తరుపున రైతులను చైతన్యం చేయాలని ఆయన విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. దేవరకద్ర నియోజకవర్గంలో 132/33 సబ్ స్టేషన్ పనులు వెంటనే పూర్తి చేయాలని, పాన్‌గల్‌మండల కేంద్రానికి 132/33 సబ్ స్టేషన్ వెంటనే మంజూరు చేయాలని ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్ రావు కు విజ్ఞప్తి చేశారు. వనపర్తి నియోజకవర్గంలో గత 9ఏళ్లలో 27 నూతన సబ్ స్టేషన్ లు మంజూరు కాగా 13 వినియోగంలోకి వచ్చాయని అన్నారు. మిగిలిన 14సబ్ స్టేషన్‌ల పనులువివిధ దశల్లో ఉన్నాయని అన్నారు. రూ.71.99కోట్లతో 6085 నూతన ట్రాన్స్‌ఫార్మర్లు, రూ.11.47 కోట్లతో 19 పవర్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేశామని, రూ.92.38కోట్ల ఖర్చుతో 19, 819 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేశామని అన్నారు. 2900 డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు కాగా నిర్మాణం పూర్తియినవి వెంటనే లబ్దిదారులకు అందజేయాలని, నిర్మాణంలో ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, టీఎస్ఎస్ పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి, డైరెక్టర్ ఆపరేషన్స్ శ్రీనివాస్‌రెడ్డి, సీజీఎం భిక్షపతి,ఎస్ఈ నాగేంద్ర, డీఈనరేందర్, ఏడీఈ ఆదయ్య,పంచాయితీరాజ్ ఎస్ఈ శివకుమార్,ఈఈ మల్లయ్య, డీఈలు అశోక్ కుమార్, ప్రమోద్ రావు, నీటిపారుదలశాఖ, గ్రామీణ నీటిసరఫరా విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



వివిధ శాఖల అధికారుల సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యే ఆల

## గత 9ఏళ్లలో 29,428 నూతన వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు : మంత్రి



విద్యుత్ సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,మార్చి 11 ప్రభాతవార్త:** హైదరాబాద్ లోని మంత్రుల నివాస సముదాయంలో వనపర్తి జిల్లా విద్యుత్ సమీక్షలో టీఎస్ఎస్ పీడీసీఎల్ సీఎండీ రఘురామ రెడ్డి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి విద్యుత్ సమీక్ష లో మాట్లాడుతూ దేశంలో మరే రాష్ట్రంలోనూ ఇంత పెద్దఎత్తున ఖర్చు చేసి విద్యుత్ సరఫరా వ్యవస్థను పటిష్టపరిచిన దఖలాలులేవని, తెలంగాణ ఏర్పడినప్పుడు 6500 మెగా వాట్లు ఉన్న విద్యుత్ నేడు 15వేల మెగా వాట్లకు చేరుకున్న ఎక్కడా ఇబ్బందులు రానివ్వడం లేదని ఆయన పేర్కొన్నారు. వనపర్తి జిల్లాలో విద్యుత్ మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం చేసిన ఖర్చులు కొత్తగా జిల్లాకు 36 నూతన 33/11 సబ్ స్టేషన్ ను మంజూరు చేసిందని అన్నారు. రూ.34.16కోట్లతో 58పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాట్లు చేసిందని, రూ.137.70 కోట్లతో 12,831 వ్యవసాయ విద్యుత్ ట్రాన్ఫార్మర్లు మంజూరు చేసిందని తెలిపారు. గత 9ఏళ్లలో 29,428 నూతన వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, రూ.143.84 కోట్లతో 33కేవీ, 11కేవీ, ఎల్‌టీ విద్యుత్ లైన్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. తొమ్మిదేళ్లలో విద్యుత్ సరపరా వ్యవస్థను బలోపేతం చేయడం మూలంగానే నేడు ఎంత విద్యుత్ డిమాండ్ పెరిగిన తట్టుకోగలుగుతున్నామని పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం సాధ్యం

● ప్రజా వ్యతిరేక విధానాలను తరిమేద్దాం : మాజీ మంత్రి డాక్టర్ నాగం జనార్ధన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి

తెల్కపల్లి, మార్చి 11 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు సంక్షేమాలు సాధ్యమని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగం జనార్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్నముద్దునూరు గ్రామంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ గ్యాస్ ధల పెంపుదల, జీఎస్టీ, డబుల్ బెడ్‌రూ, ఇళ్లు, దళితబంధు, ఉద్యోగాలు, ఊళ్లలో రోడ్లు, పెన్షన్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను అందరం కలిసి ఆ పార్టీలను రాబోయే ఎన్నికల్లో తరిమేద్దామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ, ఇందిరమ్మ రాజ్యం వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని, 500 రూపాయలకే గ్యాస్ ఇస్తామని, రైతులకు ఏకాలంలోనే రుణమాఫీ చేస్తామని, ఇందిరమ్మ ఇళ్లకు రూ. 5 లక్షలు ఇస్తామని, కౌలు రైతులకు కూడా రైతుబంధు ఇస్తామని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇస్తామని, అర్హతున్న ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు డా.నాగం శశిధర్‌రెడ్డి, పిసిసి సభ్యులు వి. బాలగౌడ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి కుమార్, మాజీ జడ్పీటిసి నారాయణగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు వెంకటయ్యగౌడ్, గౌరవ అధ్యక్షులు బాలగౌడ్, టీచర్ పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి నలుగురు కౌన్సిలర్లు రాజీనామా

● చిన్నారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ రాజీనామాలు చేస్తున్నట్లు ప్రకటన



పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్న కాంగ్రెస్ కౌన్సిలర్లు



కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామపత్రం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**వనపర్తి టౌన్,మార్చి 11 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ తరుపున వనపర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా చిన్నారెడ్డి పోటీ నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేస్తూ వనపర్తి మున్సిపాలిటీ చెందిన నలుగురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. శనివారం ఉద్యమ నేత లక్కాకుల సతీష్ కుమార్ నివాసంలో 10వ వార్డు కౌన్సిలర్ జయసుధ మధు గౌడ్, 31వ వార్డు కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ, 21వ వార్డు కౌన్సిలర్ బాపనిపల్లి వెంకటేష్, 14వ వార్డు కౌన్సిలర్ బ్రహ్మంచారి లు రాజీనామా పత్రాలపై సంతకాలు చేసి విలేకరులతో మాట్లాడుతూ చిన్నరెడ్డి అంటే తమకి ఎంతో గౌరవం ఉందని ప్రస్తుత పరిస్థితులను బట్టి నియోజకవర్గ ప్రజలంతా ఆయన అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ తిడుతున్నారని అలాంటి సంఘటనలు చూసి విన్నపుడల్లా తాము కలత చెందుతూ మనోవేదనకు గురై రాజీనామాలు చేస్తున్నట్లు ప్రకటించారు. చిన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీ లో చాలా సీనియర్ నాయకులని ఆయనకు అగ్రనాయకత్వంలో దగ్గర మంచి గౌరవం ఉన్నప్పటికీ నియోజకవర్గంలో ప్రజల విశ్వాసం కోల్పోయినందున పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి దూరమై కొత్త వారిని ఆహ్వానించాలని సూచించారు. లేదంటే బీఆర్ఎస్ కు రాజీనామా చేసి భవిష్యత్ కార్యాచరణ కోసంవేచి ఉన్న వ్యక్తులను ఆహ్వానించినా తమకు అభ్యంతరం లేదని అన్నారు.

**మనోభావాలు దెబ్బతిన్నందుకే వ్యతిరేకించాం : ఏసీసీ మాజీ సభ్యులు బండారు శ్రీనివాస్‌గౌడ్**

ఏళ్ల తరబడి కాంగ్రెస్‌లో పనిచేస్తున్న తమ అవసరం లేకుండానే కొత్త వారితో పని చేయించుకుంటానని మాజీ మంత్రి డా.జి.చిన్నారెడ్డి బాహటంగా సీనియర్‌లు అందరినీ కలచివేసిందని పీసీసీ మాజీ సభ్యులు మార్కెట్ చైర్మెన్ బండారు శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీకి సీనియర్ అవసరం లేదనే తరహాలో మాట్లాడినందుకే పార్టీలో విభేదాలకు కారణమయ్యాయని సీనియర్ అవసరం లేనప్పుడు ఏళ్ల తరబడి ప్రజలు వద్దంటున్న 1990 దశకాలంలో నుంచి ప్రతిసారి ఇదే ఆఖరి ఎన్నికలంటూ ప్రజలను, నాయకులను, కార్యకర్తలను మభ్యపెడుతూ ప్రతి ఎన్నికల్లో పోటీ చేస్తున్నాడని విమర్శించారు. ఎన్నికల్లో ఓటమీ పాలైతే పార్టీని నాయకులను పట్టించుకోకుండా వెళ్లిపోవడం ఎన్నికలు వచ్చే ఆరు నెలల ముందు నియోజకవర్గానికి వచ్చి హడావిడి చేయడం చిన్నారెడ్డికి అలవాటైందని ఎద్దేవ చేశారు. ఎమ్మెల్యే పదవి నుండి చిన్నారెడ్డి తప్పుకుంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆయనకు ఎమ్మెల్సీ,రాజ్యసభ పదవులు వస్తాయని అన్నారు. చిన్నారెడ్డికి ఎమ్మెల్యే,రాజ్యసభ పదవులు రాకుంటే ప్రాణత్యాగం చేసేందుకు కూడా వెనకాడమన్నారు.త్వరలోనే 10వేల మంది నాయకులు, కార్యకర్తలను ఒక చోటికి సమీకరించి ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరనేది సమిష్టిగా నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

## బండి సంజయ్ డౌన్ డౌన్

● భూత్పూర్ మండల కేంద్రంలో బండి దిష్టిబొమ్మ దహనం

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 11 ప్రభాతవార్త :** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భంగా భూత్పూర్ మండలం, మున్సిపాలిటీ కేంద్రంలో బిజెపి తొండి వ్యాఖ్యలను ఖండిస్తూ బండి సంజయ్ దిష్టిబొమ్మని దహనం చేశారు. మత విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో తొండి సంజయ్‌పై కేసు నమోదు చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ ఛైర్మన్ బస్వరాజ్‌గౌడ్, బాదేపల్లి మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ నారాయణగౌడ్, జిల్లా మస్కార సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్‌రెడ్డి, సభ్యులు సత్యనారాయ,అజ్జు బాయ్, ముడా డైరెక్టర్ సాయిల్, మండల వైస్ ఎంపిపి నరేష్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు మురళీధర్‌గౌడ్, అశోక్‌గౌడ్, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు బోరింగ్ నరసింహ, మండల యువజన కమిటి వైస్ అధ్యక్షులు గడ్డం ప్రేమ్‌కుమార్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






పోలీస్ స్టేషన్‌లో బండి సంజయ్‌పై ఫిర్యాదు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

# ప్రజల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యం

● నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి



ఎల్.ఓసీ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 11 ప్రభాతవార్త:** ప్రజల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలు రూపొందించి అమలు చేస్తోందని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. బిజినపల్లి మండలం మంగనూర్ గ్రామానికి చెంఇన సాంబశివుడు కుమార్తె ధృవిక గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నది. చికిత్స నిమిత్తంఎమ్మెల్యేను సంప్రదించగా రూ.1.50లక్షల ఎల్ఓసీ చెక్కును మంజూరు చేయించి శనివారం సాంబశివుడుకు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకాల అమలులో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందన్నారు.ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్నిసీఎం కల్పించారన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సమక్షంలో పలు పార్టీల నాయకుల చేరికలు



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 11 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా గడపగడపకు చేరడాన్ని చూసి ప్రతిపక్ష పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు.శనివారం బిజినపల్లి మండలం పాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్,బీఎస్పీపార్టీలకు చెందిన పలువురు నాయకులు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 76 సంవత్సరాల చరిత్రలో తెలంగాణలో ఎన్నడు అమలు కానీ సంక్షేమ పథకాలు అభివృద్ధి కేవలం 8 సంవత్సరాల్లోనే సీఎం కేసీఆర్ చేసి చూపించారన్నారు. పార్టీలో చేరిన వారికి పార్టీలో సముచిత స్థానం లభిస్తుందన్నారు. బీఆర్ఎస్ జాతీయ పార్టీగా త్వరలో జరగనున్న రాజకీయాల్లో కీలకమైన పాత్ర పోషించనుందని, ప్రధానిగా సీఎం కేసీఆర్‌ను ప్రజలు అకాంక్షిస్తున్నారన్నారు. దేశంలో 18 బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఏ ఒక్క రాష్ట్రంలోనైనా తెలంగాణ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. దేశంలో ప్రధాని మోడీ కులాలు, మతాల మధ్య విద్వేశాలను రెచ్చగొడుతూ ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తున్నారని, ప్రజలు వారికి త్వరలోనే బుద్ధి చెప్పి తరిమివేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి

■ హాత్ సే హాత్ జోడో యాత్రలో మాజీ ఎమ్మెల్యే సంతప్‌కుమార్



జోడో యాత్రలో మహిళలను పలకరిస్తున్న ఏఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే

**ఇటిక్యాల,మార్చి 11 ప్రభాతవార్త:** దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు, రైతులకు, నిరుద్యోగులకు, ఉద్యోగులకు న్యాయం జరుగుతుందని అలాగే తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఒక ఇంట్లో అర్హులైన వృద్ధులకు ఇద్దరికి వృద్ధాప్య పింఛన్ అవకాశం కాంగ్రెస్ పార్టీ కల్పిస్తుందని రైతులకు ఒకేసారి 2 లక్షలు రూపాయల రుణమాఫీ అందిస్తుందని 5 లక్షల రూపాయలతో ఉచిత ఆరోగ్యశ్రీ పథకం కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ప్రజలకు వివరించారు. శనివారం హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా మండల పరిధిలోని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ మండల పరిధిలోని కోదండపురం, సాతర్ల, వావిలాల గ్రామాలలో పర్యటిస్తూ దేశ భవిష్యత్తు సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధి కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేపట్టి దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని అదేవిధంగా అన్ని వర్గాల ప్రజల సమస్యలను తెలుసుకుని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల సమస్యలను తెలుసుకుని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అవకాశం ఉందని రూ.500లకే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తామని, ఏకకాలంలో రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, రూ. 5 లక్షలతో ఇంటి నిర్మాణం, అలాగే ఉచితంగా రూ. 5 లక్షలతో ఆరోగ్య సేవలు, 2 లక్షల ఉద్యోగ అవకాశాలు పంట పెట్టుబడి సాయం, కౌలు రైతులకు కూడా అవకాశం కల్పిస్తుందని కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ తొమ్మిదేళ్లుగా ఎలాంటి అభివృద్ధి చేయలేదని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, రైతులకు రుణమాఫీ లేదని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి లేదని, కాంటాక్టు ఉద్యోగులకు రెగ్యులరైజేషన్ చేయడం లేదని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కావడం లేదని ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని ప్రజలను కలుస్తూ ఇంటింటి ప్రచారం ఆయన చేపట్టారు. జోడోయాత్రలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలోఅలంపూర్ తాలూకాయూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సర్పంచ్ రవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రుక్మానందరెడ్డి, నాయకులు పుటాన్‌దొడ్డి మందజగన్నాథం, నారాయణ నాయుడు, ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమయ స్ఫూర్తితో పనిచేయాలి: ఎస్పీ నరసింహ



అవార్డులు అందజేస్తున్న ఎస్పీ నరసింహ

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 11,ప్రభాతవార్త:** పోలీస్ అధికారులు సిబ్బంది మరింత సమయ స్ఫూర్తితో పని చేయాలని ఎస్పీ నరసింహ అన్నారు. జిల్లాలోని అన్ని రకాల రికార్డులను సరైన సమయంలో పొందుపర్చడంలో కంట్రోల్ రూం సిబ్బంది, ఐటీ సెల్, డీసీఆర్‌బీ,స్పెషల్ బ్రాంచి,కోర్టు డ్యూటీ ఆఫీసర్లను పాత్ర చాలా ముఖ్యమైనదన్నారు. ఈమేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సమావేశం నిర్వహించారు. ఈ మేరకు సిబ్బందికి అప్రిషియేషన్ సర్టిఫికెట్లు,నగదు బహుమతి, గుడ్ సర్వీస్ ఎంట్రీ అవార్డులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాములు, డీఎస్పీ జీవీ రమణరెడ్డి,ఇన్‌స్పెక్టర్లు,స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది,క్రైం బ్యూరో సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాన్ని సందర్శించిన జడ్పీ ఛైర్‌పర్సన్



**మక్తల్,మార్చి 11 ప్రభాతవార్త:** నియోజకవర్గంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ వనజమ్మ స్వగ్రామమైన మంతన్‌గోడ్ గ్రామాన్ని శనివారం జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లుతో కలిసి సందర్శించారు. సర్పంచ్ మహదేవమ్మ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ఎస్పీ వెంకటేశ్వర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువ కులతో ఎస్పీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో గ్రామంలో ప్రశాంత వాతావరణంలో జరగడానికి సహకరించాలని మంతన్‌గోడ్ గ్రామంలో రాజకీయ గొడవలు జరగకుండా ప్రజలు ప్రశాంతంగా ఉండి రాబోయే ఎన్నికలు, పండగలు, జాతర్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కుల,మత బేధాలకు తావు లేకుండా కలసి మెలసి సామరస్యంగా జీవించాలన్నారు. గ్రామాలలో సమస్యలు, వివాదాలు సృష్టించే వారిపై నిఘా ఉంటుందని, వారిపై షీట్స్ ఓపెన్ చేస్తామన్నారు. గ్రామం లో ప్రధాన కూడళ్లలో, గ్రామానికి ఎంట్రీ, ఎగ్జిట్ ప్రధాన మార్గాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని దీనివల్ల దొంగతనాలు, అసాంఘిక పనులు చేయడానికి జంకుతారని, గ్రామ పెద్దలందరు కలిసి సిసి కెమెరాల ఏర్పాటుకు పోలీసులు సహకరిస్తారని పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం వల్ల సైబర్ మోసాలకు బలి కావద్దని 100 దయల్ చేయాలని ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎస్బీ సిఐరామ్‌లాల్, ఎస్సై పర్వతాలు, సర్పంచ్ మహదేవమ్మ, ఎంపిటిసి సుమిత్ర,వార్డు మెంబర్లు పాండు, సుజాత, సుదర్శన గౌడ్,గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన అధికారులు

**ఇటిక్యాల,మార్చి 11 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 13న సోమవారం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని శనివారం తహసిల్దార్ సుబ్రహ్మణ్యం, ఎంపిడిఓ రాఘవ పరిశీలించారు. 13వతేదీ సోమవారం ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహిస్తుండగా పోలింగ్‌కేంద్రంలో విద్యుత్,తాగునీటి సౌకర్యం, వేసవి కాలం కావడంతో ఓటర్లకు నీడ సౌకర్యం, అలాగే వీల్ ఛైర్, చర్చ్ సౌకర్యం కల్పించేందుకు చూసుకోవాలని ఆర్ఐ సుదర్శన్‌రెడ్డిని ఆదేశించారు. ఇటిక్యాలలో పోలింగ్ బూత్ నంబర్ 38లో 54 మంది ఉపాధ్యాయులు ఓటర్లుగా ఉన్నారని తహసిల్దార్ సుబ్రహ్మణ్యం తెలిపారు. పోలింగ్ ఉదయం 8 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు.

## డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం

**మక్తల్,మార్చి 11 ప్రభాతవార్త:** మక్తల్ మున్సిపాలిటీలోని 9వ వార్డులో రూ. 80 లక్షలతో డ్రైనేజీ పనులు కాంగ్రెస్ పార్టీ వార్డు కౌన్సిలర్ వాకిటి రాధిక ప్రారంభించారు. పట్టణ అభివృద్ధి పనుల్లో భాగంగా సైడ్ డ్రైనేజీ నిర్మాణం దాదాపు కిలోమీటరున్నర పనులు జరుగుతాయని, రెండో విడత ఎస్డీఎఫ్‌నిధులతో సిసి రోడ్లు త్వరలో ప్రారంభిస్తామని వార్డు ప్రజలు పూర్తిగా సహకారం అందించాలని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సందేశాన్ని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, టౌన్ అధ్యక్షులు అమరేందర్‌రెడ్డివార్డు సభ్యులకు విజ్ఞప్తి చేశారు. కెసిఆర్ హయాంలో గ్రామ పంచాయతీల మున్సిపాలిటీల, అభివృద్ధి, మౌలిక వసతులకై నిధులు మంజూరు చేస్తున్న వాటిని సద్వినియోగం చేసుకుని నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అందుకు అధికారులు సహకరిస్తారని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు వాకిటి వి. శేషగిరి, బిఆర్ఎస్‌నాయకుడు శివారెడ్డి, పద్మమ్మ, వెంకటయ్య, ఆంజనేయులు, ప్రదున్మకుమార్ పాల్గొన్నారు.

## జిల్లా బీఎస్పీ పార్టీ నూతన అధ్యక్షుడికి ఘన సన్మానం

**ఇటిక్యాల,మార్చి 11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని షేక్‌పల్లి గ్రామానికి చెందిన బహుజన సమాజ్‌వాది పార్టీ సీనియర్ నాయకులు ఎంజి కృష్ణను రెండు రోజుల క్రితం నూతన జిల్లా అధ్యక్షుడిగా రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నియమించారు. ఈ సందర్భంగా శనివారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలోని కార్యాలయంలో నూతన జిల్లా బహుజన్ సమాజ్ వాది పార్టీ అధ్యక్షుడు ఎంజి కృష్ణను పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆయన మాటాడుతూ భవిష్యత్తులో జరగబోయే ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ నిర్మాణం కోసం, పార్టీ సిద్ధాంతం గురించి, భవిష్యత్ కార్యాచరణ గురించి అలంపూర్ నియోజకవర్గంలో ప్రవీణ్‌కుమార్ గెలుపుకోసం మనందరం కలిసికట్టుగా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిరాంబాబు,జిల్లా ట్రెజరర్ అనిల్‌కుమార్, గద్వాల నియోజకవర్గ సెక్రెటరీ ముని, వడ్డేపల్లి మండల అధ్యక్షుడు లక్ష్మణ్, ఇటిక్యాల మండల అధ్యక్షులుతిరుపాల్, బీసన్న,ఇటిక్యాల మండల ప్రధాన కార్యదర్శి ఉపేందర్, సవరన్న, సురేష్, మణిరత్నం, మార్కండేయులు, అశోక్, అంజి, రాముడు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న టిడిపి ఇంటింట ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

**మద్దూరు,మార్చి 11 ప్రభాతవార్త:** మండలంలోని పలు గ్రామాలలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు ఇంటింటి తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం కొడంగల్ నియోజకవర్గం మద్దూరు మండలంలోని దోరేపల్లి, ఎర్రకుంట తండా, భీంపురం, అప్పిరెడ్డిపల్లి, అచ్చంపల్లి, ఎర్రగోన్‌తండా, చెన్నారం, బూనీడు, నిడ్జింత గ్రామాలలో ఇంటింట తెలుగుదేశం కార్యక్రమం ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొడంగల్ కో ఆర్డినేటర్ సామల వెంకట్‌ప్రసాద్, మద్దూరు మండల నాయకులు కొత్తపల్లి రవిందర్‌రెడ్డి, రవి, నిడ్జింత మెంబర్ నరేష్, రాములు, మల్లేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

## బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్సీ



బుచ్చయ్యను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, మార్చి 11 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపల్‌లోని 6వ వార్డు కౌన్సిలర్ విజయలక్ష్మి భర్త బుచ్చయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్‌తో కలిసి బుచ్చయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఎమ్మెల్సీ వాణిదేవి తమ తండ్రి దివంగత నేత పివి నరసింహారావు గారి పేరిట నిర్మించిన పీవీఎన్ఆర్ భవన్, బేగంపేటలో నిర్వహించిన వావిలాల ఖాదీ గ్రామోద్యోగ్ వస్త్ర ప్రదర్శన కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాల్గొన్నారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిని మధుసూదనాచారి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, దయానంద్‌గుప్త తదితరులు ఉన్నారు.

## దేవాలయాభివృద్ధికి రూ.2.50లక్షల విరాళం



విరాళం అందజేస్తున్న వరప్రసాద్‌రెడ్డి

**వెల్దండ, మార్చి 11 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని రాఘాయిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ ఆలయాభివృద్ధికి గతంలో ఇచ్చిన మాట ప్రకారం ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి రూ.2.50లక్షల చెక్కును శనివారం ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డిఆలయ నిర్వాహకులకుఅందించారు. ఈ సందర్భంగా వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పోచమ్మ ఆలయాభివృద్ధికి గతంలోనే రాఘవేందర్‌రెడ్డి హామీ ఇచ్చారని, హామీ మేరకు ఆలయ నిర్వాహకులకు విరాళాన్ని అందించామని, ఆలయాభివృద్ధికి తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. అదే విధంగానియోజకవర్గంలో గ్రామాలు, దేవాలయాలాభివృద్ధికి ఛైర్మన్ విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. అదే విధంగా గ్రామ గొర్రెకాపరుల సంఘం అధ్యక్షులు లోడిగ కొండలుయాదవ్ రూ.11వేలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ అచ్చాలురాములు, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, గ్రామ విజయడైరీ ఛైర్మన్ కొండలుయాదవ్, నర్సింహ్మాయాదవ్, బుచ్చిరెడ్డి, చాన్‌పాషా, సాయిలు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం: జెడ్పీటీసీ



జెడ్పీటీసీ ధ్యాప విజితారెడ్డి

**వెల్దండ, మార్చి 11 ప్రభాతవార్త:** మహిళల పట్ల గౌరవం లేని, రాజకీయ విలువలు లేని బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా బండి సంజయ్ ఉండటం దురదృష్టకరమని, ఉద్యమనేత బిడ్డగా, తండ్రి అడుగుజాడల్లో నడిచి తెలంగాణ సాంస్కృతిని ప్రపంచానికి చాటిన వ్యక్తి కవిత అని, ఆమెపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని వెల్దండ మండల జెడ్పీటీసీ ధ్యాప విజితా రెడ్డి తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ ప్రభుత్వం రోజు రోజుకు అక్కాసు కక్కుతుందని, రాష్ట్రాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని, ఎటువంటి ఇబ్బందులకు గురి చేసిన భయపడేది లేదన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాటల ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. బండి సంజయ్‌ఇష్టానుసారంగా మాట్లాడటం సబబు కాదని, తక్షణమే బహిరంగం గా క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి చల్లాను కలిసిన మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు




**ఇటిక్యాల,మార్చి 11 ప్రభాతవార్త:** ఎమ్మెల్యేల కోటాకింద ఎమ్మెల్సీ అభ్యర్థిగా అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రాంరెడ్డిని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించగా ఈనెల 9న అసెంబ్లీ కార్యాలయంలో నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకటరామిరెడ్డి ఎమ్మెల్సీగా ముఖ్యమంత్రి కెసిఆర్ఎంపిక చేయడంతో శనివారం హైదరాబాద్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మి నారాయణరెడ్డి, రంగారెడ్డి, నారాయణనాయుడు, సుధాకర్‌రెడ్డి, మహేష్ యాదవ్, ఈరన్న నాయుడు, నాగేష్‌నాయుడు, మహేష్‌చారి, సత్యం, నాగేష్ నాయుడు, ఉపేంద్రబాబు, యాదమయ్య, నవాబు, నాగన్‌గౌడ్, గోకారి విద్యాసాగర్ తదితరులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## 15న జరిగే చైతన్య సభను విజయవంతం చేయాలి

**ఇటిక్యాల,మార్చి 11 ప్రభాతవార్త:** ఈనెల 15వ తేదీన మాన్యశ్రీ కాన్షిరాం 89వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన రాజకీయ చైతన్య సభను విజయవంతం చేయాలని ఈ సభ రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో జరుగుతుందని గద్వాల జిల్లా మాదిగ జెఎసి జిల్లా అధ్యక్షుడు సలిక పోగుతిమ్మప్ప తెలిపారు. 15న హైదరాబాద్‌లో జరగబోయే రాజకీయ చైతన్య సభకు గద్వాల జిల్లా నుండి అన్ని మండలాల నుండి పెద్ద ఎత్తున మేధావులు, విద్యావంతులు తదితరులు తరలివచ్చి విజయవంతం చేయాలని మాదిగ జెఎసి జిల్లా అధ్యక్షులు తిప్పన్న జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు.

# పండుగలు ఆధ్యాత్మిక చిహ్నాలు

● నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ● ఘనంగా ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు



ఎల్లమ్మ తల్లికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**తెల్కపల్లి,మార్చి 11 ప్రభాతవార్త:** పండగలు మన ఆచార సాంప్రదాయ ఆధ్యాత్మక చిహ్నాలు అని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కురుమ యాదవుల ఆరాధ్య దైవం ఎల్లమ్మ తల్లిని సాంప్రదాయ దుస్తులు ధరించి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ పూర్వీకుల ఆచార సాంప్రదాయాల ప్రకారం ప్రతి ఒక్కరికి కులదైవం ఉంటుందని ఆయా కాలాలలో ఆ దైవాలను సాంప్రదాయ ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించడం ద్వారా ఆకులాలకు, గ్రామానికి, బంధుమిత్రులకు మంచి జరుగుతుందన్నారు. ప్రతి సాంప్రదాయాన్ని కాపాడి అందరి తోడ్పాటుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఈదుల నరెందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ మాధవరం హనుమంతరావు, మాజీ ఎంపిపిబండ పర్వతాలు, ఎంపిటిసి ఆర్.రమేష్, ఉపసర్పంచ్ కృష్ణయ్య, సొంటి శ్రీను, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ కె. లక్ష్మారెడ్డి, కురుమ యాదవుల కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ మండల, గ్రామ నాయకులు మహిళలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

# బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 11 ప్రభాతవార్త:** జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పిలుపుమేరకు బస్టాండ్ ఆవరణలో డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జక్క రఘునందన్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరించి కవితపై ఈడీ కేసులు పెట్టించి బీఆర్ఎస్ పార్టీ ఉనికిని దెబ్బకొట్టాలని చూస్తుందన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన బీఆర్ఎస్ పార్టీ తలొగ్గదని, రాబోవు రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా ఏమిటో చూపిస్తామన్నారు. ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను భేషరుతుగా వెనక్కి తీసుకొని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

**మూసాపేట,మార్చి 11 ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం మూసపేట మండల పరిధిలోని వేముల స్టేజ్ 44వ జాతీయ రహదారిపై తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను బిఆర్ఎస్ శ్రేణులు చెప్పులతో కొట్టి ఊరేగించి దహనం చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనరసింహ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు గుపని కొండయ్య, మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు అచ్చాయపల్లి సర్పంచ్ చంద్రశేఖర్, కొమిరెడ్డిపల్లి సర్పంచ్ సాయిరెడ్డి, తుంకిలేపూర్ సర్పంచ్ లక్ష్మణ్, మచ్చెందర్‌నాథ్, పల్లి శివరాములు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

# పియులో ఎంబిఏ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

● విద్యార్థులు నూతన ఆవిష్కరణ దిశగా ఎదగాలి : డాక్టర్ ఎన్. కిశోర్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 11 ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయం ఎంబిఏ ఆడిటోరియం అకాడమిక్ బ్లాక్‌లో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. యూనివర్సిటీ పిజి కాలేజీ, డిపార్టుమెంట్ ఆబిజినెస్ మేనేజ్‌మెంట్ సంయుక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. డిపార్టుమెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ఎంబిఏ 2014,2022 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంపై గత స్మృతులను నెమరు వేసుకున్నారు. పియు పరీక్షల నియంత్రణ అధికారి డా.కె. రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఎంబిఏ పూర్తి చేసి వివిధ కంపెనీలలో ఉద్యోగాలు నిర్వహిస్తున్న వారిని అభినందించారు. అంబేద్కర్ రాసిన తీసిస్ గూర్చి గుర్తు చేశారు. ఎంబిఏ హెడ్, కన్వీనర్ అర్జునకుమార్ మట్లాడుతూ సమాజ నిర్మాతలుగా ఎదిగి మరో పదిమందికి ఉద్యోగ అవకాశంకలిగించాలన్నారు. పాలమూరు విశ్వవిద్యాలయ ఖ్యాతిని పెంచి, అధ్యాపకులకు మంచి పేరు తెచ్చి, జూనియర్స్‌కు మార్గదర్శకులుగా నిలవాలన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల అభిప్రాయాలు పంచుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పియు ఉపకులపతి ప్రొ॥ లక్ష్మీకాంత్ రాథోడ్, రిజస్ట్రార్ గిరిజా మంగతాయారు, డా.కె.రాజ్‌కుమార్, డా.ఎస్ఎన్ అర్జున్‌కుమార్, ప్రిన్సిపాల్ ఎన్. కిశోర్, జావేద్ మొహ్మద్, డా.అరుంధతిరెడ్డి, నాగసుధ, విజయ్, ఎంబిఏ విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

# అభాగ్యులకు అండగా ఎంపీపీ మేఘారెడ్డి

▸▸ మోజర్ల పేద పెళ్లికూతురు వివాహానికి రూ.10వేల ఆర్థిక చేయూత ▸▸ మద్దిగట్లలో అంత్యక్రియలకు రూ.5వేల ఆర్థిక సాయం



గట్టు ఈరమ్మ కూతురు వివాహానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**పెద్దమందడి,మార్చి 11 ప్రభాతవార్త:** పెద్దమందడి మండల పరిధిలోని మోజర్ల గ్రామంలో గట్టు ఈరమ్మ కూతురు పెళ్లి కొరకు ఆర్థిక సహాయం కోరగా పెద్దమందడి ఎంపీపీ తూడి మేఘారెడ్డి స్పందించి తన వంతు సహాయం రూ.10వేలు కొత్తకాపు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గట్టు ఈరమ్మకు ఆర్థిక సహాయం అందజేశారు. దానికి గాను ఈరమ్మ తన కూతురు ఎంపీపీ మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

**నిరుపేద కుటుంబానికి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేసిన ఎంపీపీ..**

పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామంలో నరసింహగౌడ్ (30) అనారోగ్యంతో మృతిచెందిన విషయాన్ని ఎంపీపీ మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తక్షణ సహాయం కింద అంత్యక్రియలకు రూ.5వేలు బాధిత కుటుంబానికి మద్దిగట్ల టీఎమ్ఆర్ యువసేన సభ్యులు అందజేశారు.



అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న టీఎమ్ఆర్ యువసేన సభ్యులు

## త్యాగానికి ప్రతిరూపం స్త్రీ

**మహిళా దినోత్సవం సందర్భంగా మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ సతీమణి శారద**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 11 ప్రభాతవార్త:** స్త్రీ తన జీవితం మొత్తం తన కుటుంబం కోసం, తన చుట్టు ఉన్న వారికోసం నిరంతరం శ్రమించే ఆలోచించే నిస్వార్థ పరురాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సతీమణి వి.శారద తెలిపారు. స్త్రీలు ప్రేమకు, అభిమానానికి, త్యాగాలకు ఆదర్శనీయులని ఆమె అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని బ్రహ్మనవాడి వాసవి కళ్యాణ మండపంలో పట్టణ ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భూమినుంచి అంతరిక్షం వరకు అన్ని రంగాలలో స్త్రీలు ఉత్సాహంగా, ధైర్యంగా పాల్గొంటున్నారని ఆమె తెలిపారు. ప్రస్తుత సమాజంలో స్త్రీలు ఎన్నో విజయాలు సాధిస్తున్నారని అన్నారు. సమాజంలో పురుషులతో పాటు సమానంగా మహిళలు కూడా అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు. మహిళా సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. ఈసందర్భంగా మహిళలందరికి శారద శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యురాలు జ్యోతి, మహిళా మండలి జిల్లా అధ్యక్షురాలు గుద్దేటి మంజుల, మహిళా మండలి అధ్యక్షురాలు సంబు బాలామణి, ప్రధాన కార్యదర్శి భార్గవి, కోశాధికారి భాగ్యలక్ష్మి, సువర్ణ, కొండా సువర్ణ, వలకొండ శ్రీదేవి, గుండా పద్మ తదితరులు పాల్గొన్నారు.



మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సతీమణి శారద

## సర్వ మతాలలో దేశభక్తిని పెంపొందించే దిశగ పనిచేసేది ఆర్ఎస్ఎస్

**మక్తల్,మార్చి 11 ప్రభాతవార్త :** సర్వమతాలను కలుపుకుని పోయి వారిలో దేశభక్తిని పెంపొందించి భారతదేశాన్ని విశ్వ గురుగా చూడాలన్నది రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆ దిశగా పని చేస్తుందని పాలమూరు విభాగ కార్యవాహ పత్తి కొండ రాము అన్నారు. మక్తల్ పట్టణంలో శనివారం మక్తల్ ప్రఖండన సమ్మేళనం సమావేశం నిర్వహించడం జరిగింది. అంతకుముందు మిని స్టేడియం నుండి మక్తల్ పురవీధుల గుండా భరతమాత, డాక్టర్ హెడ్గేవర్, గురూజీ చిత్రపటాలను పూలమాలలతో అలంకరించిన ప్రత్యేక వాహనంలో ఉంచి దాదాపు 1000మంది వివిధ హోదాలోఉన్న వ్యక్తులు స్వయం సేవకులు గణేశా ధరించి పదసంచాలనం చేశారు. ఆయా వీధుల్లో మహిళలు పూలజల్లు కురిపించడం విశేషం. అనంతరం ప్లే గ్రౌండ్‌లో నిర్వహించిన సమ్మేళనానికి ముఖ్య అతిథిగా పత్తి కొండ రాము హాజరై ఆర్ఎస్ఎస్ మతసమస్త కాలనీ ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించి సమాజానికి ఉపయోగపడే రీతిగా తయారు చేయడం పాలనను ప్రేమించడం దేశభక్తిని పెంపొందిండం మానవ నిర్మాణం చేసే విద్యాశాఖ ఆర్ఎస్ఎస్ పని చేస్తుందని జరిగిన యుద్ధంలో సైనికులకు సేవలు అందించడం దేశంలో వరదల్లో సహాయ కార్యక్రమాలు సమయంలోస్వయం సేవకుల సేవలనుదేశ విదేశాల ప్రశంసించారనిఆర్ఎస్ఎస్‌లో నిర్వహించే వివిధ కార్యక్ర మాలను చూసి హేళన చేసేవారు ఆర్ఎస్ఎస్‌లో రోజు చేసే యోగాల వల్ల మనిషిలో రుగ్మతలు పారదోస్తాయని ప్రపంచం లోనే యోగాకు ప్రత్యేక దినంగా ఏర్పడిందని వారన్నారు. కార్యక్రమానికి ఇలాంటి సంఘటనలు జరగకుండా మక్తల్ ఎస్సై పర్వతాలు, సిఐ సీతయ్య సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఈ స్థలం ప్రభుత్వ స్మశాన స్థలం

● శనగపల్లిలో నోటీసు బోర్డును ఏర్పాటు చేసిన అధికారులు



స్థలం స్మశాన వాటిక స్థలానికి సంబంధించిందని ఏర్పాటు చేసిన నోటీసు బోర్డు

**ఇటిక్యాల,మార్చి 11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని శనగపల్లి గ్రామంలో షాబాద రెవెన్యూ శివరులోని సర్వే నంబర్ 369లో గల 11 గుంటల భూమి పూర్వపు స్మశాన స్థలం రెవెన్యూ రికార్డులో ఉందని ఈ స్థలాన్ని ఎవరు ఆక్రమించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ సుబ్రహ్మణ్యం, ఎంపిడిఓ రాఘవ, ఎంపిఓ భాస్కర్ యాదవ్, అలంపూర్ సిఐ పూర్యనాయక్, ఇటిక్యాల ఎస్సై ఆధ్వర్యంలో శనివారంగ్రామానికి చేరుకుని ఆ స్థలంలో నోటీసు బోర్డును ఏర్పాటు చేశారు. పూర్వపు స్మశాన వాటిక స్థలంలో అక్రమంగా అనుమతులు లేకుండా చర్చి నిర్మాణం కొరకు ఏర్పాట్లు చేసుకుంటున్నారని గ్రామానికి చెందిన కొంతమంది రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ స్థలంలో కొన్ని రోజుల కిందట తడకలతో కూడిన గుడిసెను ఏర్పాటు చేసుకున్నారని రెవెన్యూ అధికారుల దృష్టికి రాగా ఇదివరకే 2 సార్లు ఆర్ఐ ఇద్దరు కానిస్టేబుళ్లు అక్కడికి వెళ్లి ఈ స్థలం పూర్వపు స్మశాన వాటిక స్థలంగా ఉందని ఇందులో వేసిన గుడిసెను తొలగించాలని ఇది ప్రభుత్వ స్థలమని సూచించగా వారు ఒప్పుకోలేదు. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం తహసిల్దార్ సుబ్రహ్మణ్యం, ఎంపిడిఓ రాఘవ, ఎంపిఓ భాస్కర్ యాదవ్, ఆర్ఐ సుదర్శన్‌రెడ్డి, అలంపూర్ సిఐ సూర్యనాయక్, ఇటిక్యాల, కోదండపురం ఎస్సైలు గోకారి వెంకటస్వామి, ఆర్ఐ సుదర్శన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రేణుకతో పాటు 40మందికి పైగా మహిళా పోలీస్, పోలీస్ సిబ్బంది గ్రామానికి చేరుకున్నారు. అనంతరం పూర్వపు స్మశాన వాటిక స్థలంలో వేసుకున్న గుడిసెను తొలగించారు. అనంతరం నోటీసు బోర్డును ఏర్పాటు చేసి ఈ స్థలం ప్రభుత్వ పూర్వపు స్మశాన వాటిక స్థలం సంబంధించినది ఇక్కడ ఎవరైనా అక్రమంగా ఆక్రమించిన వారిపైచర్యలు తీసుకుంటామని సూచిస్తూ నోటీస్ బోర్డును ఏర్పాటు చేశారు. అధికారులు, పోలీసులు గ్రామానికి వెళ్లడంతో ఎవరు కూడా ఆ స్థలం దగ్గరకు రాలేకపోయారు. సాయంత్రం వరకు కూడా పోలీస్ సిబ్బంది, విఆర్ఏ తదితరులు అక్కడే ఉన్నారు.

## బండి సంజయ్‌పై బీఆర్ఎస్ నేతల కన్నెర్ర

- ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బండి దిష్టిబొమ్మ దహనం
- మహబూబ్‌నగర్, హన్వాడ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు



మహబూబ్‌నగర్ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న మహిళలు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 11,ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాంస్ చేస్తూ మహబూబ్‌నగర్, హన్వాడ పోలీస్ స్టేషన్లలో మహిళలు, బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. ఈమేరకు బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. హన్వాడ మండల కేంద్రంలోని మహబూబ్‌నగర్ - తాండూర్ హైవేపై బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఓ జాతీయ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీగా ఉండి తన స్థాయిని దిగజారి ఎమ్మెల్సీ కవితపై వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని హన్వాడ ఎంపీపీ బాలరాజు, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు కరుణాకర్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి సంజయ్ క్షమాపణ చెప్పే వరకు ఆందోళన కొనసాగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ ఛైర్మన్ కృష్ణ గౌడ్, సర్పంచ్ సుధ, మాజీ జెడ్పీటీసీ నరేందర్, సింగిల్ విండో డైరెక్టర్లు శ్రీనివాసులు, రవీందర్, నాయకులు రమణారెడ్డి, అనంతరెడ్డి, మహేశ్, బసిరెడ్డి, సత్యం, మహేందర్, వెంకటయ్య పాల్గొన్నారు.

**మహబూబ్‌నగర్‌లో:** ఎమ్మెల్సీ కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మహబూబ్‌నగర్ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో మహిళలు ఫిర్యాదు చేశారు. బండి సంజయ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని బీఆర్ఎస్ పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలు లక్ష్మీ, ప్రధాన కార్యదర్శి సుధ, కౌన్సిలర్ వనజ, కో ఆప్షన్ సభ్యురాలు జ్యోతి పోలీసుకు ఫిర్యాదు చేశారు. బండికి అక్కాచెల్లెల్లు లేరా అని నిలదీశారు. ఆయనను పిచ్చి ఆసుపత్రిలో జాయిన్ చేయాలన్నారు. మహిళలంటూ గౌరవం లేని బండి సంజయ్‌ను బీజేపీ నుంచి బహిష్కరించాలనని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ గణేశ్, పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు శివరాజు, వినోద్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాక కార్యదర్శి సుదీప్‌రెడ్డి, బాలు ముదిరాజ్, సత్యపాల్, వినోద్ పాల్గొన్నారు.

**అడ్డాకుల,మార్చి 11 ప్రభాతవార్త:** అడ్డాకుల మండల కేంద్రంలో ఎమ్మెల్సీ కవిత పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు రాష్ట్ర బీజేపీ పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి సింగల్ విండో అధ్యక్షుడు జింతేదర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, రమేష్ గౌడ్, కదిరి శ్రీనివాస్, చంద్రమోహన్ రెడ్డి, సర్పంచులు భాస్కర్, కిషన్ నాయక్, అడ్డాకుల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, యూత్ అధ్యక్షుడు బాలరాజ్, సత్యనారాయణ రెడ్డి, మనోహర్, హీరోలాల్, పాండునాయక్, గుడిబండ శ్రీనివాస్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

### బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలి : ఉమామహేశ్వర దేవస్థాన కమిటి డైరెక్టర్ పెద్దిరాజు

**పదర,మార్చి 11 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలని ఉమామహేశ్వరం డైరెక్టర్ జబ్బు పెద్దిరాజు యాదవ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం వారు విలేఖరులతో మాటాడుతూ మహిళ అనే గౌరవం లేకుండా ఇష్టానుసారంగా అవాకులు, చవాకులు మాట్లాడితే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవితపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకుని బే షరతుగా క్షమాపణ చెప్పాలని పదర మండల బిఆర్ఎస్ పార్టీ నుండి డిమాండ్ చేశారు. లేనిఎడల మహిళా లోకం తరపున ఆందోళనలను ఉధృతం చేసి తెలంగాణ రాష్ట్రంలో బండి సంజయ్‌ని తిరగకుండా చేస్తామని వారు హెచ్చరించారు. ఒక మహిళ ప్రజా ప్రతినిధి పట్ల బిజెపి పార్టీ నాయకుడు బండి సంస్కార హీనుడు చేసిన చిల్లర వ్యాఖ్యలు ఆ పార్టీ నీచ స్వభావాన్ని బట్టబయలు చేస్తున్నాయన్నారు. తెలంగాణ సమాజం మిమ్మల్ని మీ పార్టీని తరిమికొట్టి తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ సందర్భంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు దాసరి ఎల్లయ్య ఉన్నారు.

## మున్సిపల్ సిబ్బందికి వైద్య పరీక్షలు

**పెబ్బేరు,మార్చి 11ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎద్దుల కరుణ శ్రీసాయినాథ్ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ ఆఫీస్‌లో మున్సిపల్ సిబ్బందికి వైద్య అధికారి డా.వినీల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ వెంకట సుబ్బమ్మ, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, ఏఎన్ఎమ్ ఎస్ లావణ్య, శారద, మున్సిపల్ మేనేజర్ గణేష్, బాలు శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి, ఆశా కార్యకర్తలు రమాదేవి, కృష్ణవేణి, సావిత్రి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పల్లెనిద్ర

- ఎన్నికలప్పుడు స్మశానానికి ఇస్తానన్న స్థలం ఇవ్వకుండా ఒకవర్గం మోసం?
- స్మశానానికి వెళ్లేదారి ఆక్రమణకు గురైన వారికి వంత పాడుతున్న పాలకులు
- ప్రధాన రహదారి మట్టి రోడ్డు వల్ల దుమ్ము, ధూళి ఇళ్లలోకి వెళ్లి అనారోగ్యాల పాలువుతున్న ప్రజలు
- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్


సమస్యలు అడిగి తెలుసుకుంటున్న దృశ్యం


డ్రైనేజీలను పరిశీలిస్తున్న దృశ్యం

**ధరూర్, మార్చి 11 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ధరూర్ మండల కేంద్రంలో పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగాగొంగళ్ల రంజిత్‌కుమార్ రాత్రి బసచేసి ఉదయాన్నే గ్రామంలో కలియ తిరుగుతూ పలు సమస్యలు తెలుసుకున్నారు. గ్రామస్తులు తమ సమస్యలు తెలియజేస్తూ ఎన్నికలప్పుడు రెండు వర్గాలు గ్రామానికి స్మశానం కోసం ఇస్తామన్న నాలుగు ఎకరాల పొలాన్ని ఒక వర్గం వారు రెండు ఎకరాలు ఇవ్వగా, మరొక వర్గం వారు ఆ స్థలంలో శవాలను పూడ్చనీయకుండా అడ్డుకుంటున్నారని, అలాగే స్మశానానికి వెళ్లే దారి ఆక్రమణకు గురైనా పాలకులు వారికి వంత పాడుతున్నారని, స్మశానానికి ఇచ్చినటువంటి స్థలం గ్రామ పంచాయతీ పేరిట కాకుండా వాళ్ల పేరునే పెట్టుకుని రైతు బంధు డబ్బులు తీసుకుంటున్నారని అలాగే ఒక రాష్ట్రానికి వెళ్లే ప్రధాన రహదారి మట్టి రోడ్డువల్ల ఇండ్లు దుమ్ము ధూళితో నిండిపోయి తినేతిండి సైతం కలుషితమై అనారోగ్యాల పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పాతగేరిలో డ్రైనేజీ నీరు ఒకచోట చేరి స్టోరేజ్ అవ్వడం వల్ల దుర్వాసనతో దోమల, ఈగల వల్ల రోగాల బారినపడుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ట్రాన్స్‌ఫార్మర్‌కు చుట్టురక్షణ వలయం లేకపోవడం వల్ల ప్రమాద భరితంగా ఉన్నదని, అలాగే చాలా వీధులలో డ్రైనేజ్ వ్యవస్థ లేక మురుగునీరు ఇళ్ల ముందరనే ఆగుతున్నదని, చాలా వీధులలో మురికి కాలువలను శుభ్రం చేయకపోవడం వల్ల దుర్గంధ భరితమవుతున్నదని ఈ సందర్భంగా ప్రజలు గొంగళ్ల రంజిత్‌కుమార్‌దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్‌కుమార్ వెంటనే ఈ సమస్యలను తీర్చకపోతే, ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని దోషులుగా నిలబెట్టడమే గాక నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రజలను సంఘటితం చేసి పోరాడుతామనిఅన్నారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామనాయకులు అడవి ఆంజనేయులు, కృష్ణ, జగదీష్, దరెప్ప, నంసింహులు, వెంకటేశ్, రామాంజనేయులు, చిన్నసవారి, సవారప్పలతో పాటు నడిగడ్డ హక్కుల పోరాటసమితి ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, నాయకులు రంగస్వామి, పరశురాముడు, ప్రేమ్‌రాజ్, పశుల నరసింహులు, సుదర్శన్, తిరుమలేష్, దరెప్ప, ఊరబాయిరాములు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న ఢిల్లీలో ధర్నా


రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఎస్.అజయ్

**అమరచింత, మార్చి 11 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నూతన ఆర్థిక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న ఢిల్లీలో మహా ధర్నా నిర్వహిస్తున్నామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.అజయ్ తెలిపారు. శనివారం అమరచింత మండల పరిధిలోని పాంరెడ్డిపల్లి గ్రామంలో ధర్నాకు సంబందించిన కరపత్రాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏడాదికి రూ.2లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఉద్యోగాలు కల్పించడంలో ఘోరంగా వైఫల్యం చెందిదని ఆయన విమర్శించారు. వివిధ రంగాల్లో పని చేసుతన్న కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పు చెప్పిన కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని అన్నారు. కార్మికులకు నష్టం జరిగే 4లేబర్ కోడ్ లను అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని ఆయన అన్నారు. ప్రపంచ బ్యాక్ లో దాచుకున్న నల్లధనాన్ని పేదలకు పంచుతానని చెప్పిన ప్రధానమంత్రి కార్పోరేట్ సంస్థలకు కొమ్ముకాస్తు పరిశ్రమలను బడా వ్యాపారులకు అప్పజెప్పడం దుర్మార్గమని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే ధర్నా కు రైతులు, కార్మికులు భారీగాతరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్, నరసింహ, మోహన్, సుబ్బన్న, గోవింద్, కురుమన్న, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా టీంకు అభినందన


వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా టీంను అభినందిస్తున్న దృశ్యం

**వనపర్తి టౌన్, మార్చి 11 ప్రభాతవార్త:** స్టేట్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ మీటింగ్ లో స్టేట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా టీం ను అభినందించడం జరిగింది. ఫేసుబుక్, ఇంస్టాగ్రామ్, ట్విట్టర్ కాంగ్రెస్ పార్టీ సందేశాలను షేర్ చేయడం అనుసరించడంలో చురుకుగా వ్యవహరించారని అన్ని మండలాలకు సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ ను నియమించారని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా టీం మాట్లాడుతూ టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మెన్ ఏఐసీసీ కార్యదర్శి జి.చిన్నారెడ్డి మాకు అవకాశం ఇచ్చారని ఆయన ఆశీస్సులతో ముందుకు నడుస్తామని తెలుపుతూ వనపర్తి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం డా.జి.చిన్నారెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎం.దేవన్న యాదవ్, కో ఆర్డినేటర్ చంద్రశేఖర్, అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్వారాపోగు వెంకటేష్, గోపాల్‌పేట ప్రవీణ్, శ్రీరంగాపురం రమేష్, పెబ్బేరు శ్రీకాంత్, జల్లాఘణపురం ఎండి.అజీమ్, పెద్దమందడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పలు వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే


గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**గద్వాల ప్రతినిధి, మార్చి 11 ప్రభాతవార్త:** గద్వాల టౌన్ గద్వాల మండలం, గట్టు మండల పరిధిలోని వివిధ గ్రామంలోని పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆశీర్వదించారు. నూతన వధూవరులకు కానుకనుగా అందజేశారు. గద్వాల జిల్లా కేంద్రంలో టీచర్ ఎల్లస్వామి నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మజీద్, కౌన్సిలర్ మురళి, ఆలయ కమిటి చైర్మన్ సతీష్, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ ఇమాన్‌సాబ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, సింగిల్ విండో వైస్ చైర్మన్ మహాదేవప్ప, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు మహానందిరెడ్డి, నరెందర్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, వెంకటన్నగౌడ్, నారాయణ, తిమ్మప్ప, ఖాజా, వినోద్, రాముడు, తిమోజీ, వెంకటేష్, శేఖర్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**నవాబ్‌పేట, మార్చి 11 ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ కవతపై రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా నవాబ్‌పేట మండల టిఆర్‌ఎస్ మహిళా విభాగం పార్టీ అధ్యక్షురాలు కలాల లక్ష్మి, ప్రధాన కార్యదర్శి కొన్ననూల లక్ష్మి, మాజీ జడ్పీటిసి ఇందిరాదేవి, ఎంపిటిజి జ్యోతి, సర్పంచ్ గంగమ్మ, మాజీ ఎంపిటిసి మల్లీశ్వరి కోడి గంటి స్వాతి, టిఆర్‌ఎస్ మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి పోలీస్ స్టేషన్‌లో బండి సంజయ్‌పై ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

## విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారాన్ని నేర్పాలి

- ఆర్ఆర్ఎస్ ఉమ్మడి పాలమూరు ధర్మజాగరణ ప్రముఖ్ లక్ష్మీకాంతరెడ్డి
- తపోవన్ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం






**దేవరకద్ర, మార్చి 11 ప్రభాతవార్త:** విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారాన్ని కూడ ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా అందించాల్సిన భాధ్యత ఉపాధ్యాయులనై ఎంతైన ఉందని ఆర్ఆర్ఎస్ ఉమ్మడి పాలమూరు ధర్మ జాగరణ ప్రముఖ్ లక్ష్మీకాంతరెడ్డి అన్నారు. ఈ విషయంలో విద్యార్థుల తల్లితండ్రులు కూడ తగు జాగ్రత్తలు తీసుకొని భాధ్యత వ్యవహరించాలన్నారు. దేవరకద్ర మండలం డోకూర్ తపోవన్ ప్రవేటు పాఠశాలలో శుక్రవారం రాత్రి పాఠశాల వార్షికోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లక్ష్మీకాంతరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువడాన్ని నేర్చుకోవాలన్నారు. అప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించగల్గుతారన్నారు. ఓ లక్ష్యంతో విద్యార్థులు ముందుకు వెళ్ళాలన్నారు. అప్పుడు వారికి విజయం తప్పక వరిస్తుందన్నారు.

**ఆకట్టుకొన్న విద్యార్థుల ప్రదర్శనలు:** ఈ సందర్భంగా తపోవన్ విద్యార్థులు ప్రదర్శించిన వివిద ప్రదర్శనలు చూపరులను ఎంతగానో ఆకట్టుకొన్నాయి. అలాగే కార్యక్రమానికి వచ్చిన ఆహుతులను పాఠశాల తరపున ఘనంగా సన్మానించారు. మొంమోంటోలను అందజేశారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టస్మా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొండ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, దేవరకద్ర పీఏసిఎస్ చైర్మెన్ నరేందర్‌రెడ్డి, పాఠశాల ప్రిన్స్‌పాల్ వర్కుటి నిరంజన్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్లు అంజనేయులు, దశరథ్‌లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు ఆయా తరగతుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థుల ప్రదర్శన

## నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలందించడమే ఉప్పల ట్రస్ట్ లక్ష్యం

- ఉప్పల ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్
- 26న అమ్మ పూజా కార్యక్రమం


రోగులకు మందులను అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, మార్చి11 ప్రభాతవార్త:** నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలందించడమే ఉప్పల ట్రస్ట్ లక్ష్యమని ఉప్పల ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో శనివారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలతో కలిసి ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ప్రారంభించారు. ఉప్పల వెంకటేష్ తనయుడు డాక్టర్ ఉప్పల అకిల్ ఆధ్వర్యంలో కామినేని ఆసుపత్రి వైద్యులచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులను అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి మాట్లాడుతూ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో అభినందనీయమని, గ్రామాల్లో పేద ప్రజలకు వైద్య ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి వారికి అన్ని పరీక్షలు నిర్వహించి మందులను అందించడం ఎంతో గొప్ప విషయమన్నారు. అనంతరం ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో285 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందించామని, ప్రతి గ్రామంలో ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ నెల 26న మండల కేంద్రంలో 2వేల మంది విద్యార్థులతో అమ్మ పూజా కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య శిబిరాలకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఎంపీటీసీ ఉమా విజయేందర్‌రెడ్డి, పూరి రమేష్, మిర్యాల రాజయ్య, ఉప్పు ఆంజనేయులు, శశిపాల్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, శేఖర్, సంతోష్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ కవితకు బండిసంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలి

- దేవరకద్ర మండల బీఆర్‌ఎస్ నాయకుల డిమాండ్
- బండిసంజయ్‌పై పోలీసులకు ఫిర్యాదు

**దేవరకద్ర, మార్చి11 ప్రభాతవార్త:** బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితకు బండ సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలని దేవరకద్ర మండల బీఆర్‌ఎస్ నాయకుల డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితపై బిజెపి యంపి బండిసంజయ్ చేసిన అనుచిత వాఖ్యలకు నిరసనగా దేవరకద్రలో శనివారం బీఆర్‌ఎస్ నాయకులు పెద్ద ఎత్తున ఆంధోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పాతబస్టాండు వద్ద ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆదేశానుసారం బిజెపి యంపి బండిసంజయ్ దిష్టి బొమ్మను బీఆర్‌ఎస్ నాయకులు దగ్దం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి ప్రసంగించారు. మహిళలను కించపరిచే బండిసంజయ్ నోటిని ఫినాయిల్‌తో కడుగాలన్నారు. మహిళలను గౌరవించలేని అధ్యక్షుడున్న దౌర్భాగ్య పరిస్థితి బిజెపికి ఏర్పడిందన్నారు. ఈడి ఏంచేసేది బిజెపికి ఎలా తెలుస్తుందని బీఆర్‌ఎస్ నాయకులు ప్రశ్నించారు. బిజెపి చేతిలో దర్యాప్తు సంస్థలు కీలుబొమ్మలనడానికి బిజెపి నేతలముందస్తు వ్యాఖ్యలే నిదర్శనమన్నారు. బిజెపిచేస్తున్న అన్యాయాలను ఎదురిస్తే కేసులు పెట్టడం ఎంతవరకు సబబన్నారు. ఎన్ని కేసులు పెట్టినఉద్యమ నేపథ్యంనుండివచ్చినబీఆర్‌ఎస్ భయపడే ప్రసక్తేలేదన్నారు.


దేవరకద్రలో బండిసంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


బండిసంజయ్‌పై పోలీసులకు ఫిర్యాదుచేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

**బండిసంజయ్‌పై పోలీసులకు ఫిర్యాదు:** ఈ సందర్భంగా స్థానిక పోలీస్‌స్టేషంలో బీఆర్‌ఎస్ నాయకులు బండిసంజయ్ పై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డిలతో పాటు బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు మున్నూరు బాల్‌రాజ్, వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ విజయవెంకటేశ్, నాయకులు కొండశ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, తుమ్మలశేఖర్‌రెడ్డి, దొబ్బలి అంజనేయులు, శివానంద్, ఉప్పరిసత్యం, యుగేందర్‌రెడ్డి, చల్మారెడ్డి, కొండ భాస్కర్‌రెడ్డి, హన్మంతు, బాలసాయన్న, భార్గవ్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

## పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎఐఎస్‌ఎఫ్ నాయకులు

**వనపర్తి టౌన్, మార్చి11 ప్రభాతవార్త:** పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయిం బర్స్ మెంట్, స్కాలర్‌షిప్ బకాయి నిధులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు జె.నరేష్, డివిజన్ కార్యదర్శి గోకంవంశీ డిమాండ్ చేశారు. ఈనెల 13న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి కలెక్టర్‌కు అందజేస్తామని అన్నారు. ఫీజుల నియంత్ర ణచట్టం పటిష్టంగా అమలు చేయాలని 15న కలెక్టర్ కు విజ్ఞప్తి చేస్తామని అన్నారు. మార్చి 23న షాహిద్ భగత్ సింగ్ వర్ధంతిని వనపర్తిలో ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న కార్పోరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలని, వేసవిలో ముందస్తు అడ్మిషన్లు ప్రచారం చేస్తున్న విద్య సంస్థలపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్‌ఎఫ్ ఉమ్మడి పాలమూరు జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు జూన్ మొదటి వారంలో, రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు జూన్ చివరి వారంలో మేడ్చల్ జిల్లాలో జరుగుతున్నాయని అన్నారు. విద్యార్థులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి విజయ్, ప్రజాద్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ ఏర్పాటుకు రూ.1.45లక్షల విరాళం అందజేత


చెక్కును అందజేస్తున్న వరప్రసాద్‌రెడ్డి

**కల్వకుర్తి, మార్చి 11 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం ఎల్లికల్ తండాలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రతిష్ఠించనున్న ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.1.45లక్షల చెక్కును ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి ఆలయ కమిటీ నిర్వాహకులకు విరాళం అందించారు. ఈ సందర్భంగా వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయాలాభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ ద్వారా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. తండా అభివృద్ధికి ఫౌండేషన్ తరుపున కృషి చేస్తామన్నారు. అదే విధంగా తండాలో వాటర్‌ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎల్లికల్ తండావాసులు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## పీహెచ్‌డీ పట్టా అందుకున్న ఎంజీ తండా యువకుడు


పీహెచ్‌డీ పట్టా అందుకుంటున్న రాథోడ్ జవహార్‌లాల్

**వెల్దండ, మార్చి 11 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని ఎంజీ తాండకు చెందిన రాథోడ్ జవహార్ లాల్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డిజైన్ ఆఫ్ ఏ క్వాలిటి ఆఫ్ సర్వీస్ కన్‌స్ట్రయిడ్ రౌటింగ్ ఫ్రేమ్ వర్క్ ఫర్ వైర్‌లెస్ మల్టీమీడియా సెన్సార్ నెట్‌వర్క్ అంశంపై సమర్పించిన పరిశోధన పత్రానికి గాను పీహెచ్‌డీ పట్టా లభించడంపై తాండ వాసులతో పాటు మండల వాసులు హర్షం వ్యక్తం చేశారు. చిన్ననాటి నుంచి ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుకొని నేడు డాక్టరేట్ పట్టా అందుకోవడంఎంతో గర్వకారణంగా ఉందని జవహార్ లాల్ తెలిపారు. ప్రజా జీవనానికి ఉపయోగపడే విధంగా నా పరిశోధన ఉండటం ఎంతో సంతోషకరంగా ఉందని, సహకరించిన సూపర్‌వైజర్ నిర్మలదేవి, ప్రొఫెసర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మండల మాదిగ ఐక్య వేధిక కమిటీ అధ్యక్షులుగా మీసాల అంజయ్య


మండల మాదిగ ఐక్య వేదిక కమిటీ సమావేశం

**వెల్దండ, మార్చి 11 ప్రభాతవార్త:** మండల మాదిగ ఐక్య వేధిక నూతన కమిటీ అధ్యక్షులుగా చెదురుపల్లి గ్రామానికి చెందిన మీసాల అంజయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాదిగల ఐక్య వేధిక వ్యవస్థాపక అధ్యక్షులు కొయ్యల పుల్లయ్య సమక్షంలో శనివారం వెల్దండ మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. కమిటీ ప్రధాన కార్యదర్శిగా తలారి జంగయ్య, ఉపాధ్యక్షులు మంగళపల్లి వెంకటయ్య, దుళ్ల సామేల్, పకాడి జగదీశ్వర్, కార్యదర్శులుగా ఎర్ర శ్రీను, కొమ్ము అంజయ్య, కొప్పు అంజయ్య, సంయుక్త కార్యదర్శులుగా దొబ్బల భాస్కర్, పోలే అశోక్, దుబ్బ వెంకటేష్, వట్టెపు రామస్వామి, కోశాధికారిగా దాసరి రాము, ప్రచార కార్యదర్శిగా కొమ్ము లింగం, దూళ్ల పెద్దయ్య, మల్లెపాకుల శేఖర్‌లను ఎన్నుకొని నూతన కమిటీసభ్యులను శాలువాలతోసన్మానించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ కన్వీనర్లుపకాడి జయప్రకాష్, నక్కరకంటి శ్రీనివాసులు, దార్ల కుమార్, తాంత్ర జంగయ్య, గుద్దటి ప్రభాకర్‌లు ఉన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాషరావు



**వీపనగండ్ల, మార్చి11 ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలో బత్తుల ఆంజనేయు ఆహ్వానం మేరకు ఆయన కుమారుడు అజయ్ కుమార్ యాదవ్, సుమిత్రల వివాహ వేడుకల్లో రంగినేని అభిలాషరావు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనవెంట వీపనగండ్ల మండల అధ్యక్షులు గోదల బీరయ్య యాదవ్, మండల కిసాన్‌సల్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, నరసింహ, సాయిబాబ, గడ్డమీది ఎల్లయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయంలో భక్తులకు అన్నదానం



**మల్దకల్, మార్చి 11 ప్రభాతవార్త:** మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. గద్వాల, అయిజ, రాయచూర్, కర్నూలు, హైదరాబాద్ తదితర ప్రాంతాల భక్తులు దేవాలయంలో స్వామివారికి అర్చనలు చేయించి తీర్థప్రసాదాలు తీసుకున్నారు. దేవాలయానికి వచ్చినభక్తులకుతాటికుంట గ్రామానికి చెందిన పల్లా తిమ్మయ్యశెట్టి అనే భక్తుడు ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈఓ సత్యచంద్రారెడ్డి, అర్చకులు మధుసూదనాచారి, రమేష్, రవి, దీరేంద్రాస్, వాల్మీకి పూజారులు అన్నదానం, పూజలునిర్వహించి ప్రారంభించారు. కార్యక్రమంలోచంద్రశేఖర్‌రావు, పరశురాముడు, లక్ష్మినారాయణ, వాల్మీకి పూజారులు తిమ్మయ్యశెట్టి, ఆర్యవైశ్యసంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి లెటర్ అందజేసిన ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి, మార్చి 11 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల మండల పరిధిలోని కొండపల్లి గ్రామానికి చెందిన శివకృష్ణ తండ్రి బీరన్నకు మెరుగైన వైద్యచికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 2 లక్షల 50 వేలఎల్‌ఓసి లెటర్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి వారి కుటంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతాప్‌గౌడ్, కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వీర్లపల్లి జోడో యాత్రపై మాణిక్ రావు ఠాక్రే కితాబు...

**జోడో యాత్ర ప్రొఫైల్‌ను ఠాక్రేకు అందజేసిన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆశోక్**

**షాద్‌నగర్, మార్చి 11, (ప్రభాతవార్త) :**
తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న హత్ సే హత్ జోడో యాత్రను షాద్‌నగర్ నియోజకవర్గంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇంఛార్జ్ వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా నియోజకవర్గంలో హత్ సే హత్ జోడో యాత్ర ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆశోక్ వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో హత్ సే హత్ జోడోకు సంబంధించి గత నెల రోజులుగా చేపట్టిన వివిధ కార్యక్రమాల వివరాల ప్రొఫైల్‌ను శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో తెలంగాణ వ్యవహారాల ఇంఛార్జ్ మాణిక్‌రావు ఠాక్రేకు ప్రత్యేకంగా అందజేశారు. శనివారం గాంధీ భవన్‌లో తెలంగాణ సోషల్ మీడియా కోఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్ రావు ఠాక్రేను నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆశోక్ పూల బొకేను అందజేసి శాలువతో సన్మానించారు. వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన హత్ సే హత్ జోడోయాత్ర ప్రొఫైల్‌ను చూసిన మాణిక్ రావు ఠాక్రే శభాష్ వీర్లపల్లి శంకర్ అంటూ కితాబు ఇచ్చారని ఆశోక్ స్థానిక మీడియాకు తెలిజేశారు. అదేవిధంగా సోషల్ మీడియా కోఆర్డినేటర్ల సమావేశంలో మాణిక్ రావు ఠాక్రే మాట్లాడుతూ.. హత్ సే హత్ జోడో అభియాన్ యాత్ర నిర్వహించడంలో తెలంగాణ రాష్ట్రంలో షాద్‌నగర్ నియోజకవర్గం ముందంజలో ఉందని అన్నారు. ఇదేవిధంగా నియోజకవర్గంలో మరింత ఉత్సహంగా జోడో యాత్రను ప్రజల్లోకి తీసుకెళ్లాలనని ఆయన సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆశోక్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో దయాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్యాంకుమార్, మనోహార్, రాధాకృష్ణ, హలీం, దీక్షిత్‌రెడ్డి, బాలు, రవీందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


మాణిక్ రావు ఠాక్రేకు జోడో యాత్ర వివరాలను అందిస్తున్న ఆశోక్

## మోత్కుపల్లి గ్రామంలో సిసి రోడ్డు పనులు


సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచు పి. పాండురంగారెడ్డి

**కోట్‌పల్లి, మార్చి 11 ప్రభాతవార్త**
కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో ఎన్ఆర్ఇజిఎస్ క్రింద మంజూరైన నిధులతో గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించి సీసీ రోడ్డు పనులు చేపట్టడం జరిగిందని గ్రామ సర్పంచు పి .పాండు రంగారెడ్డి అన్నారు. శనివారం నాడు అయన సీసీ రోడ్డు పనులు ప్రారంభించి అయన మాట్లాడారు. గ్రామంలో గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి కాలనీలో సీసీరోడ్లు, అండర్‌డ్రైనేజి, వంటి పనులు చేయడం జరిగిందని అదే విధంగా గ్రామంలో పరిశుభ్రంగా ఉండే విధంగా అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటునామని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో ఉప సర్పంచు సురేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు,

## కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి టిఆర్ఆర్ ఆర్థిక సహాయం

**చౌడపూర్ మార్చి11,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని భజ్య నాయక్ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇస్లావత్ జన్యా నాయక్ మరణించిన విషయం తెలుసుకొని పరిగి మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడినడ అందుబాటులో లేకున్నా..స్థానిక నాయకులచే బాధిత కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు శివరాం నాయక్,ఎంపిటిసి సంగీత,చత్ర్య నాయక్,మండల ఉపాధ్యక్షుడు నరసింహా నాయక్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య, గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## దేవుని పడకల్‌లో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం



**తలకొండపల్లి మార్చి11,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో శనివారం జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభమయ్యాయి.17వ జిల్లా స్థాయి, బాలురు,బాలికల వాలీబాల్ పోటీలను పిఈటి మల్లేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ పోటీలను ఆలయ కమిటీ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి హాజరై పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దేవుని పడకల గ్రామంలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయమని,క్రీడాకారులు ఇలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఆటలు ముగించుకోవాలని సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్ తిరుపతి,మాజీ ఎంపిటిసి కృష్ణ తదితరులు ఉన్నారు.

## బండి సంజయ్ వ్యాఖ్యల పట్ల నిరసన



**పరిగి మార్చి11,ప్రభాతవార్త :**
ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మీద బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ శనివారం పరిగి నియోజకవర్గంలో బండి సంజయ్ దిష్టిబోమ్మను బీఆర్ఎస్ నాయకులు దహానం చేశారు.అనంతరం స్థానిక పోలీసు స్టేషన్‌లో బండి సంజయ్‌పై చట్టరీత్య కఠినమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి అరవింద్,పాక్స్ వైస్ చైర్మన్ భాస్కర్,మండల అధ్యక్షుడు ఆంజనేయులు,టౌన్ ప్రెసిడెంట్ సంతోష్,కౌన్సిలర్లు నాగేశ్వర్ ,ము నీర్,అర్చన రవి కుమార్ ,ఎంపిటిల ఫోరం మండల అధ్యక్షుడు వెంకటరామి రెడ్డి, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ హాజీ పటేల్,మాజీ డిప్యూటీ సర్పంచ్ బషీర్, నజీర్,అన్వర్,మహేందర్,వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు మదర్సా దారుల్ ఉలుం సాలన జల్సా


జల్సా కార్యక్రమాల వివరాలను వెల్లడిస్తున్న సయ్యద్ ఖలీల్

**ఆమనగల్లు, మార్చి11, ప్రభాతవార్త:**
ఆమనగల్లు పట్టణంలోని కళ్యాణి గార్డెన్స్‌లో ఆదివారం ఉదయం జష్ నే దస్తార్ బంది వతక్సిమే సనద్ అజీమ్ వ షాన్ జల్సా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్థానిక మదర్సా కమిటీ అధ్యక్షుడు సయ్యద్ ఖలీల్ అన్నారు. మదర్సా ప్రిన్సిపాల్ మౌలానా అబ్దుల్ కరీం ఆధ్వర్యంలో కార్యక్రమానికి అధ్యక్షతన నిర్వహించి కొనసాగుతుందన్నారు. ఆదివారం ఆమనగల్లు పట్టణంలో విలేకరులతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సయ్యద్ ఖలీల్ మాట్లాడుతూ జల్సా వేడుకల సంధర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని, వేడుకలకు అల్ హాజ్ సయ్యద్ రహుఫ్ అలీ ఖాద్రీ ముల్తాని సాహెబ్ సదర్ మదర్సా దారుల్ ఉలూం అరేబియా, కౌరంపేట్ అల్ హాజ్ మహ్మమద్ తస్లీం అన్సారీఖాద్రీ, సాహెబ్‌నాయబ్, సదర్ మదర్సాదారుల్ ఉలూం అరేబియా హాజరౌతున్నట్లు ఆయన వివరించారు. కావున అన్ని మండలాల మైనార్టీ వర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఖలీల్ కోరారు. కార్యక్రమంలో రఫీక్, అబ్బు, హనీఫ్, అలీమ్, అజీమ్, జహీర్, హాఫీజ్,ఫిరోజ్, జహంగిర్,అప్సర్ ఉన్నారు.

## స్నేహితుడిపై దాడి చేసిన వ్యక్తికి ఐదేళ్ల జైలు శిక్ష

**శంకర్‌పల్లి, మార్చి 11, ప్రభాతవార్త :**
స్నేహితుడిపై దాడి చేసిన వ్యక్తికి చేవెళ్ల కోర్టు జైలు శిక్ష విధించిందని శంకర్‌పల్లి సీఐ మహేష్‌గౌడ్ తెలిపారు. సీఐ మాట్లాడుతూ.... పట్టణానికి చెందిన అమిత్ పాండే 2016 సంవత్సరంలో తన స్నేహితుడు సూర్య నారాయణ రావుని కట్టెతో కొట్టగా పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు కాగా అప్పటి ఎస్సై రామేశ్వర్‌రెడ్డి అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారని తెల్పగా, శనివారం అతనిపై ఐదేళ్ల జైలు శిక్ష రూ.50వేలు జరిమానా విధించిందని తెలిపారు.

# డబ్బుల వ్యవహారంలో దాడులు

**-ఇరువర్గాల అనుచరులతో అట్టుడికిన వైనం**
**- తుపాకీ నీడన చెగూరు పరిసరాలు**


సరొత్తం రెడ్డి ఇంటి వద్ద పోలీసులు


పరిసర ప్రాంతంలో ఉన్న ఓవర్గం అనుచరులు

**నందిగామ మార్చి11,ప్రభాతవార్త :**
ఇరువురు స్నేహితుల మధ్య డబ్బుల వ్యవహారం చిలికి చినికి గాలి వానలా మారి ఉద్రిక్త వాతావరణానికి దారితీసింది.నందిగామ మండలం చెగూరుకు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి చెరుకు సరోత్తం రెడ్డి ఆయన మిత్రుడు కంచి సురేంద్రనాథ్ మధ్య డబ్బుల వ్యవహారంలో తలెత్తిన వివాదం శనివారం ఉద్రిక్త పరిస్థితికి దారితీసి భయాందోళన వాతావరణాన్ని సృష్టించింది. డబ్బులు చెల్లించేదాక ఇంట్లో నుండి వెళ్లే ప్రసక్తే లేదని సురేంద్రనాథ్ అనుచరులు గత వారం రోజుల నుండి ఇంటి పరిసరాల్లో తిష్టివేశారు.ఈ వ్యవహారంపై యజమాని చెరుకు సరోత్తం రెడ్డి నందిగామ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఇరువురు స్నేహితులు కలిసి మాట్లాడుకొని సమస్య పరిష్కరించుకోవాలని సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య సర్ది చెప్పారు.ఇవేమి పట్టించుకోకుండా శనివారం ఉదయం సరోత్తం రెడ్డికి సంబంధించిన అనుచరులు మరో పక్క సురేంద్రనాథ్ అనుచరులు చెగూరులో సంచరించడంతో గ్రామస్థులు భయాందోళనకు గురై పోలీసులకు సమాచారం ఇచ్చారు.దీంతో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య నేతృత్వంలో షాద్‌నగర్ ఎస్ఐ విజయ్ తమ పోలీసు బలగాలను మోహరించి ఇరువర్గాలను చెదరగోట్టారు.ఈ వ్యవహారంలో సరేంద్రనాథ్‌తో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ తెలిపారు.ఈ సంఘటనపై గ్రామంలో పరిసర ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.గ్రామ పరిసరాలో గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పేదలు సిఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**కీసర,మార్చి11,ప్రభాతవార్తః**
నిరుపేదలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సద్వినియోగం చేసుకోవాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.నాగారం మున్సిపాలిటీ పరిది లోని హంసవ్వకు 11 వేలు,కుమార్‌కి 37,500 వేల రూపాయలు మంజూరు అయింది.చైర్మన్ చంద్రారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో శనివారం చెక్కులను అందజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు కొండంత అండగా టీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందన్నారు.సీఎం సహాయనిధి ద్వారా ఎంతో మంది పేద ప్రజలు లబ్ది పొందుతున్నారన్నారు.అనారోగ్యం కారణంగా బాధపడుతూ మెరుగైన వైద్య సేవలను పొందుతున్నారని పేదలకు సీఎం సహాయం వరంలాంటిదన్నారు.ప్రజల క్షేమమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని,పేద ప్రజలకు భరోసానిస్తున్న ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వమని.పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు.నిరుపేదలకు టీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందన్నారు.అనారోగ్యం కారణాలతో ఎవరైన ఇబ్బందులు పడితే నా శాయశక్తులా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు.బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు తేళ్ల శ్రీధర్,కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్,నాయకులు నిమ్మల శ్రీను,శ్రీకాంత్ యాదవ్,ఖాజా తదితరులు పాల్గొన్నారు.


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

# ఛలో ఢిల్లీని జయప్రదం చేయాలి : మధుసూదన్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి

**యాచారం, మార్చి 9 ప్రభాతవార్త**
కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న నిర్వహించే ఢిల్లీలో నిర్వహించే ర్యాలీని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి. మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎఐకెఎస్, ఎఐఎడబ్ల్యుయు, సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బిజెపి ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ఈ ర్యాలీని చేపడుతున్నట్లు తెలిపారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడం కోసం ఈ నెల 16న మండల కేంద్రంలో జీపు యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. మంచాల, ఇబ్రహీంపట్నం, యంజల్, అబ్దుల్లాపూర్‌మెట్‌లో జీపుయాత్ర నిర్వహించి 21న ఇబ్రహీంపట్నంలో ముగుస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ ధనవంతులను మరింత ధనవంతులుగా చేస్తూ పేదల జీవితాలను మరింత దిగజార్చుతుందన్నారు. పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తుందన్నారు. గత సంవత్సరం రూ. 90 వేల కోట్ల బడ్జెట్ ఉంటే ఈ సంవత్సరం కేవలం రూ. 60 వేల కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. ఉపాధి హామీ పథకంలో అనేక మార్పులు తెచ్చి పేదలకు ఉపాధి హామీ పథకాన్ని దూరం చేస్తుందన్నారు. నూతన వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చి ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం కోసం ప్రయత్నిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే కార్యక్రమాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యకాస జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య, రైతు సంఘం మండల అధ్యక్షుడు తావునాయక్, సీఐటియు మండల నాయకులు చందునాయక్, ధర్మన్నగూడ సర్పంచ్ బాషయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు ఐలయ్య, వ్యకాస మండల నాయకులు రాములు, జంగయ్య, ఫౌల్, జంగయ్య, జంగారెడ్డి, సంజీవ, కోటయ్య, గోవర్ధన్, వెంకటేష్; శోభ, మొగిలయ్య, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ ఖబడ్దార్ !

**-బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్**

**పెద్దేముల్, మార్చి 11, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు, భారత జాగృతి అధ్యక్షురాలు ఎంఎల్‌సి కల్వకుంట్ల కవితపై లేనిపోని ఆరోపణలు చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఖబర్ధార్ అని మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్ హెచ్చరించారు. కల్వకుంట్ల కవితపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలో బండి సంజయ్ దిష్టి బొమ్మను బిఆర్ఎస్ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కోహీర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కల్వకుంట్ల కవితను మహిళ అని చూడకుండా బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. రాష్ట్రంలో బిజెపి నాయకులకు కాలం చెల్లిందని, రాబోయే రోజులలో కేంద్రంలో బిజెపిని గద్దెదింపడం ఖాయమని జోస్యంచెప్పారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలను అణగదొక్కేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని, అందుకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కల్వకుంట్ల కవితకు బేషరతుగా బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలని, లేనిచో గ్రామాలలో తిరగనివ్వబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్‌పార్టీ ప్రధానకార్యదర్శి సి. రంగయ్య, గ్రామ కమిటి అధ్యక్షుడు డివై ప్రసాద్, కార్యదర్శి వెంకట్, ఉపాధ్యాక్షులు శేఖర్, సీనియర్ నాయకులు రాములు, ఎల్లప్ప, పురుషప్ప, రాంచెంద్రి, నర్సిములు, వెంకటయ్య. యువకులు తదితరులు పాల్గొన్నారు.


పెద్దేముల్‌లో బండి సంజయ్ దిష్టి బొమ్మను దగ్ధం చేస్తున్న నాయకులు

## సిసి రోడ్డు పనుల పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు


సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**కొడంగల్,మార్చి 11 ప్రభాతవార్త**
మండల పరిధిలోని బురాన్‌పూర్,మదనలపల్లి తండా,సూర్యానాయక తండాలో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను బీఆర్ఎస్ నాయకులు దేశ్యా నాయక్,మండల వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి తదితరులు పరిశీలించారు. శనివారం ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను వారు పరిశీలించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అధ్వర్యంలో గతంలో ఎన్నడూ లేని విధంగా నేడు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయన్నారు. గతంలో పాలించిన నాయకులు ఏనాడు తండాలను పట్టించుకున్న పాపాన పోలేదని అలాంటిది ప్రస్తుత ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేపడుతు అభివృద్దిలో ముందుకు సాగుతున్నాయన్నారు.

## చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి


సీఐకు ఫిర్యాదు చేస్తున్న ఖాజీ,మైనార్టీ నాయకులు

**కొడంగల్,మార్చి 11ప్రభాతవార్త**
ప్రభుత్వం తరపున ఎన్నికైన తనను కాదని ఎలాంటి అర్హతలు లేకుండా పెళ్ళిళ్ళు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఖాజీతో పాటు మైనార్టీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు శనివారం కొడంగల్ మండలంలో ఖాజీ (ముస్లీంల పెళ్ళిళ్ళు చేసే గురువు)గా ప్రభుత్వ తరపున ఎన్నికైన తనను కాదని అక్రమంగా అర్హతలు లేని తాండూర్ పట్టనానికి చెందిన మోలాన ఎండీ షబ్బీర్‌తో పాటు మండలానికి చెందిన శంషుద్దీన్,లయక్ అలీలు పెళ్ళిళ్ళు చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని ఆదీతో పాటు మైనార్టీ నాయకులు సీఐ శంకర్‌కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తాను ప్రభుత్వం తరపున అర్హత గల ఖాజీగా నియమింపబడ్డానని,తగిన అర్హత నియామకపు పత్రాలు కలిగి ఉన్నానని ఆయన తెలిపాడు.కావున చట్ట విరుద్ధమైన పనులు చేస్తున్న ముగ్గురిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ ఎస్ఎం. గౌసన్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హత్ సే హత్ జోడో


బోయపల్లి తండాలో హాత్‌సే హాత్ జోడో కార్యక్రమంలో పాల్గొన్న కాం గ్రెస్ నాయకులు

**కొడంగల్,మార్చి 11ప్రభాతవార్త**
కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని చేపట్టారు. శనివారం మండల పరిధిలోని బొనమ్మతండా,భీమిలి తండా,బోయపల్లి తండాల్లో టీపీసీసీ సభ్యులు ఎండీ.యూసుఫ్,మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆనంద్‌రెడ్డి,ఆసీఫ్‌ఖాన్,తార్యానాయక్,మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్, సీనియర్ నాయకులు అంబయ్యగౌడ్ తదితరులు మాట్లాడుతు బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తు కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలను వివరిస్తు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.వరంగల్ సభలో కాంగ్రేస్ పార్టీ అధినేత రాహోల్‌గాంధీ డిక్లరేషన్‌కు కాంగ్రేస్ పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు వెంకటప్ప,బాబా భాయ్,భీమ్సినాయక్,ఫేమ్లిభాయా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ ఈ శ్రమ్ కార్డుల పంపిణీ


అవుశాపూర్‌లో వైయస్ రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ కార్డులను అందజేస్తున్న ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 11, ప్రభాతవార్త:**
పేద ప్రజల సంక్షేమం కొరకు కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్, ఈ శ్రమ్ వంటి పథకాలను అందిస్తుందని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ గ్రామంలో శనివారం వైయస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ శ్రమ్, ఆయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేశారు. ప్రజలకు ఉపయోగపడే పథకాల గుర్తింపు కార్డులను తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో లామినేషన్ చేసి ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ శ్రమ్ ద్వారా ఆకస్మాత్తుగా మృత్యువాత పడితే రెండు లక్షల రూపాయలు, ఆయుష్మాన్ భారత్ ద్వారా పేదలకు వైద్య సదుపాయం ఉచితంగా అందిస్తారని అన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ 28 రాష్ట్రాల్లో కోట్లాదిమందికీ ఆయుష్మాన్ భారత్ ద్వారా సేవలందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీతో పాటు సర్పంచ్ ఏనుగు కావేరి, వార్డు సభ్యుడు రవినాయక్, నాయకులు ఏనుగు మశ్చేందర్ రెడ్డి, గడీల వెంకటేశ్, కాసుల వెంకటేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లకు సన్మానాలు


ఘట్‌కేసర్ సిహెచ్‌సీలో వైద్యులను సన్మానించిన మున్సిపల్ చైర్‌పర్సన్ పావని యాదవ్, కౌన్సిలర్ వసంతగౌడ్

**ఘట్‌కేసర్, మార్చి 11, ప్రభాతవార్త:**
ఆసుపత్రులకు వచ్చే రోగులకు మహిళా వైద్యులు, సిబ్బంది అందిస్తున్న మరువలేనివని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనియాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ సామాజిక ఆసుపత్రిలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ పావనియాదవ్, స్థానిక కౌన్సిలర్ బండారి వసంతలు మహిళా వైద్యురాళ్లను, నర్సులను శాలువాలతో సన్మానించి పూలమొక్కలను అందజేశారు. కోవిడ్ విపత్కర సమయంలో వైద్యులు, నర్సులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కరోనా రోగులకు చికిత్స అందించారని ఆమె అభినందించారు. వైద్య రంగంలో మహిళా వైద్యులు ఎక్కువగా రాణిస్తూ రోగులకు మెరుగైన సేవలు చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో వైద్యురాలు శారద, మాలతీ, రజిని, హెడ్‌నర్సులు శమంతకమణి, జానకీ, వసంత, నర్సులు కుమారీ అనిత, కుమారీ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**బషీరాబాద్,మార్చి11,ప్రభాతవార్త:** యాలాల మండలం అగ్గనూరు గ్రామానికి చెందిన చాకలి శ్రీకాంత్ ఎలాంటి అనుమతులు లేకుండా శనివారం సాయంత్రం బషీరాబాద్ మండల పరిధిలోని కాశీంపూర్ గ్రామం వద్ద ఇసుక తరలిస్తుండగా బషీరాబాద్ పోలీసులు పట్టుకున్నారు. ఈ క్రమంలో డ్రైవర్ తప్పించుకునే ప్రయత్నం చేయగా డ్రైవర్‌తో పాటుగ ఇసుక ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి తెలిపారు.